# వైరల్ హెపటైటిస్ వ్యాధి ప్రాణాంతకం..!

## (28 జూలై 'ప్రపంచ హెపటైటిస్ దినం' సందర్భంగా)

కాలేయ వాపుతో పాటు కాలేయ సంబంధ వ్యాధులు, హెపాటోసెల్యులార్ కాన్సర్ లాంటి తీవ్ర ప్రాణాంతక వ్యాధులను 'వైరల్ హెపటైటిస్'గా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు ఒకరు చినిపోవడానికి కారణమైన కాలేయ వాపు లేదా హెరటైటిస్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి 28 జూలై రోజున 'ప్రపంచ హెపటైటిస్ దినం' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. ప్రపంచ హెపటైటిస్ దినం-2023 వేదికగా 'ఒకే జీవితం ఒకే కాలేయం (వన్ లైఫ్ వన్ లివర్)' అనబడే నినాదాన్ని ప్రచారం చేయటానికి నిర్ణయించారు. ప్రజారోగ్య ప్రమాదకర వ్యాధుల జాబితా నుంచి హెపటైటిస్‌ను 2030 నాటికి తప్పించడానికి ఐరాస పక్కా ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 354 మిలియన్ల ప్రజలు దీర్ఘకాలిక, స్వల్పకాలిక హెపటైటిస్ వ్యాధుల బారినపడ్డారు. ఏడాదికి 1.1 మిలియన్ల హెపటైటిస్ రోగుల మరణాలు నమోదు కాగా, 9.4 మిలియన్ల రోగులకు వైద్య చికిత్సలు జరుగుతున్నాయి.

**హెపటైటిస్‌లో రకాలు:**

హైపటైటిస్ వ్యాధికి ఐదు రకాల వైరస్ స్టేయిన్లు ఏ, బి, సి, డి మరియు ఈ ఉండగా, వీటిలో బి, సి హైపటైటిస్ వల్ల అధిక మరణాలు, కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. నవజాత శిశువులకు హైపటైటిస్ టీకాలు వేయించడం, సత్వరమే పరీక్షలు చేయించుకోవడం, సకాలంలో చికిత్స తీసుకోవడం, తల్లులు జాగ్రత్తలు తీసుకోవడం, ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవడం లాంటి విషయాల్లో అలక్ష్యం వహిస్తే హెరటైటిస్ ప్రాణాలను కూడా తీసుకుంటుందని గమనించాలి.

**ప్రపంచ హెపటైటిస్ దినం పూర్వాపరాలు:**

1967లో 'బరూచ్ బ్లుమ్‌బెర్గ్' హెపటైటిస్‌ను కనుగొనడమే కాకుండా 1969లో హెపటైటిస్ – బి వ్యాధికి టీకాను కూడా రూపొందించడంతో వారి జన్మదినం 28 జూలై రోజున ప్రతి ఏట ప్రపంచ హెపటైటిస్ దినం నిర్వహించుట జరుగుతున్నది. 1976ల ఫిజియాలజీలో నోబెల్ బహుమతిని పొందిన బ్లూమ్‌బెర్గ్ సేవలు అత్యంత ప్రశంసనీయమైవనవి. టిబి, హెచ్ఐవి మరణాలు ఏటా తగ్గినప్పటికీ, హెపటైటిస్ కారణ మరణాలు క్రమంగా పెరగడం విచారకరం. 2015 నుంచి హెపటైటిస్-సి నిర్మూలన కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. హెపటైటిస్-బి వ్యాధితో ప్రతి ఏట 10,000 కేసులు, 23,000 మరణాలు జరుగుతున్నాయని, హెపటైటిస్-సి వల్ల 67,000 కేసులు, 84,000 మరణాలు నమోదవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. హెపటైటిస్ సోకిన వారిలో 18 శాతం పరీక్షలు చేయించుకుంటున్నారని, వారిలో 3 శాతం మాత్రమే చికిత్సను పొందుతున్నారు. హెపటైటిస్-సి సోకిన వారిలో 22 శాతం పరీక్షలు చేయించుకోగా, 18 శాతం వైద్యం చేయించుకుంటున్నారు.

**భారత్‌లో హెపటైటిస్:**

భారతదేశంలో హెపటైటిస్ వ్యాధి ప్రమాదకర రోగాల జాబితాలో చేరింది. దేశంలో హెపటైటిస్-సి వ్యాధితో 40 మిలియన్లు బాధపడుతుండగా, వైరల్ హెపటైటిస్‌తో సాలీన 2.5 లక్షలు మరణిస్తున్నారు. లక్షల మందికి వైరల్ హెరటైటిస్ సోకినా పరీక్షలు చేయించుకోవడం లేదని, వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాంతకంగా మారుతున్నది. ప్రపంచ హెపటైటిస్-బి భారంలో ఇండియా 11 శాతం మోస్తుండడం ప్రమాదకరంగా మారుతున్నది. దేశ జనాభాలో హెపటైటిస్-బి వ్యాప్తి 3-4 శాతంగా అండవచ్చని అంచనా. హెపటైటిస్-సి వ్యాధి ఇండియాలో 8.7 మిలియన్ల ప్రజల్లో ప్రబలి ఉంది.

**వ్యాధి లక్షణాలు:**

హెపటైటిస్ సోకిన రోగుల్లో కండరాలు/కీళ్ళ నెప్పులు, తల నొప్పి, పసుపు రంగు కళ్ళు, అలసి పోవడం, పచ్చకామెర్లు, మానసిక ఒత్తిడి, అనారోగ్యం కలుగుతాయి. హెపటైటిస్-బి నిర్మూలనకు టీకాలు అందుబాటులో ఉండగా, 90 శాతం హెపటైటిస్-సి వ్యాధి చికిత్సతో నయం అవుతుంది. అపరిశుభ్ర ఆహారం, కలుషిత నీరు, చేపలు, వ్యాధిగ్రస్తుల సమీపాన మెదలడం, వైరస్ సోకిన వ్యక్తితో లైంగిక సంబంధాల వల్ల హెపటైటిస్-ఏ సోకుతుంది. వ్యాధి నిరోధానికి టీకాలు వేయించడం, రోగులకు దూరంగా ఉండడం, స్వలింగ సంపర్కానికి దూరంగా ఉండడం, మాదక ద్రవ్యాల అలవాటుకు దూరంగా ఉండడం, పరిశుభ్ర కుటుంబ వాతావరణం లాంటి జాగ్రత్తలతో హెపటైటిస్‌ను కొంత మేరకు నివారించవచ్చు.

హెపటైటిస్ లాంటి ఇతర ప్రాణాంతక వ్యాధుల పట్ల కొంత అలసత్వం వహించకుండా తరుచుగా మన కాలేయ ఆరోగ్యాన్ని పరీక్షించుకుంటూ ముందు జాగ్రత్తలు తీసుకుందాం. ఆరోగ్యమనే దీపం ఉండగానే కాలేయమనే ఇల్లును చక్కదిద్దుకుందాం. ప్రపంచ మానవాళి కరోనా లాంటి విపత్తులకు దూరంగా ఉంటూనే ఇతర ప్రమాదకర వ్యాధుల పట్ల తగు ముందు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# అందరూ తమ తమ కార్యస్థానంలో ఉండాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

### -జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగరాదు

### -అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

సంగారెడ్డి, జూలై 27 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో కురుస్తున్న వర్షాలతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో గురు, శుక్రవారం రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షం కురుస్తుందని వాతావరణశాఖ హెచ్చరిక దృష్ట్యా కలెక్టర్ శరత్ గురువారం కలెక్టరేట్ నుండి అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలపై,ఆయా శాఖలు చేపట్టిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు రెడ్ అలర్ట్ హెచ్చరిక ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు వారి వారి కార్య స్థానంలో ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. మండలం వారీగా ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులతో కూడిన వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు అందరూ టీంగా పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో లోతట్టు కాలనీలు, ఏరియాలను సందర్శించి సురక్షితమా, సురక్షితం కాదా అన్న వివరాల నివేదికను ఇవ్వాలన్నారు. సురక్షితం కానీ చోట తగిన చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, నానిన గోడలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో, లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరం మేరకు అప్పటికప్పుడు తగిన చర్యలు చేపట్టేలా గ్రామపంచాయతీ, మున్సిపల్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర తగు జాగ్రత్తలు



చేపట్టాలని, వాటర్ ఓవర్ ఫ్లో అవుతున్న రోడ్లు, కాజ్ వేలు,వంతెనల వద్ద కాషన్ బోర్డ్స్ పెట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, వాహనాలను డైవర్ట్ చేసి పంపాలని పోలీస్ అధికారులకు సూచించారు.

నీటిపారుదల, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు జిల్లాలో నిండిన చెరువులు డ్యామ్ లు అన్నింటిని తనిఖీ చేయాలని, బండ్ వాక్ చేసి ఆయా పరిస్థితులను గమనించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అలుగు పారుతున్న చెరువులు, కుంటలు, డ్యాంల వద్దకు ఎవరు వెళ్లకుండా టాం టాం వేయించాలని సూచించారు. మంజీరా, సింగూర్ డ్యామ్ ల వద్ద గజ ఈతగాళ్లను మూడు షిఫ్ట్ లలో పడవల తో పాటు ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారికి సూచించారు. మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లరాదని, కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, తెగిన వైర్లతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా పనిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో డిజాస్టర్ రెస్పాన్స్ టీములు కూడా ఉన్నాయని, మండల స్థాయిలోనూ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ టీమ్స్ అన్నింటిని అప్రమత్తం చేయాలని, వైరల్ ఫీవర్స్ వస్తున్నందున వారికి వెంటనే అవసరమైన మందులను అందిస్తూ, తగిన జాగ్రత్తలు, సూచనలు ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. పంటలు మునిగిన చోట నీటిని ఏ విధంగా తీసివేయాలి, ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్న వాటిపై వ్యవసాయ అధికారులు రైతులకు సూచించాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణ రెగ్యులర్గా జరగాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, నాలాలను శుభ్రం చేయించాలని, ప్రతిరోజు ఉదయం 7 గంటల లోగా పారిశుద్ధ్య నిర్వహణ కావాలని, ఆయా నివేదికలను ఇవ్వా లని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఆయా అధికారులందరూ హెడ్ క్వార్టర్స్ ను విడిచి వెళ్లకుండా క్షేత్ర పరిధిలో ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ ఓవర్ ఫ్లో ట్యాంక్స్ వద్దకి, చెరువులలోకి చేపలు పట్టడానికి ఎవరిని అనుమతించవద్దని, అదేవిధంగా టూరిస్టులు సెల్ఫీల కోసం నీటిలోకి దిగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. 24 గంటలు డ్యూటీలో అలర్ట్ గా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్రిడ్జిలు, రోడ్లపై వాటర్ ఫ్లో అవుతున్నచోట రోడ్లను మూసివేసి, బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి దుర్ఘటనలు జరగాకుండా అన్ని విధాల కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అందరి సమన్వయంతో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం, దుర్ఘటనలు జరగకుండా ప్రజలను కాపాడుకుందామన్నారు. అధిక వర్షాల నుండి అన్ని విధాల సురక్షితంగా బయటపడేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కోఆర్డినేషన్తో పనిచేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, నీటిపారుదల శాఖ ఈ మురళీధర్, జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు,డిఎస్పిలు, ఎంపీడీవోలు, ఎంపీలు, తహసిల్దార్లు, ఆయా శాఖల మండల డివిజన్ స్థాయి అధికారులు,సి ఐలు,ఎస్ ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5న వికారాబాద్ జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం

వికారాబాద్ జూలై 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ఆగస్టు 5న 2023 వికారాబాద్ జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఆగస్టు 5 శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, సద్గురు సాయిరాం హాస్పటల్, ఆలీ బాగ్, వికారాబాద్ నందు నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అదనపు జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యక్రమాల గురించి చర్చ తదుపరి వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీలో నమోదు కాబడిన 574 మంది సభ్యులు ఉన్నారని, వారిలో నుండి (10) మందిని నూతన మేనేజింగ్ కమిటీ సభ్యులు గా ఎన్నుకొంటారని, కావున వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయగలరని సాయి చౌదరి ఒక ప్రకటనలో కోరారు.

# రేషన్ దుకాణాల్లో నిల్వల పరిమాణంలో తేడాలు వస్తే, కేసులు

### -పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టీ "మాచన"




హైదరాబాద్ జూలై 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రేషన్ బియ్యం "దందా" చేసే అక్రమార్కులు ఎక్కడ ఉన్నా పట్టుకుంటానని, రేషన్ ను నల్ల బజారు కు తరలించే ఆలోచనకు ఫుల్ స్టాప్ పెట్టాలనీ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం నాడు ప్రజాపంపిణీ కి ఆఖరు కావడం తో ఆయన రంగారెడ్డి జిల్లా బాలాపూర్ లో చౌక దుకాణాల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. జులై నెల కు గాను ప్రజాపంపిణీ బుధవారం తో ముగిస్తోనీదని చెప్పారు. లబ్ధి దారులు పోర్టబిలిటి సౌకర్యం ఉపయోగించుకుని తెలంగాణా లో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చు అని స్పష్టం చేశారు. రేషన్ దుకాణాల్లో నిల్వల పరిమాణం లో తేడాలు వస్తే, కేసులు ఖాయం అని హెచ్చరించారు.

# అణుశక్తి రంగంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత.. కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 27:అణుశక్తి రంగంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్, ప్రజా ఫిర్యాదులు, అణుశక్తి శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో అణురంగంలో అమలు చేస్తున్న భద్రత చర్యలను మంత్రి వివరించారు.ప్రాంతం ఎంపిక,, డిజైన్, నిర్మాణం, ప్రారంభం, నిర్వహణ అంశాల్లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ప్లాంట్ వైఫల్యం, వైవిధ్య భద్రతా సూత్రాలు,పటిష్ట రక్షణ విధానాలకు లోబడి అణు విద్యుత్ కేంద్రాల స్థాపనకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. దీనివల్ల రేడియోధార్మికత మూలం , పర్యావరణం మధ్య బహుళ అడ్డంకులు ఏర్పడతాయని మంత్రి వివరించారు.

అత్యంత అర్హత కలిగిన, శిక్షణ పొంది లైసెన్స్ పొందిన సిబ్బంది ద్వారా పటిష్ట విధానాలు అమలు చేస్తూ కార్యకలాపాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. అణు విద్యుత్ ప్లాంట్ లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ తగిన వ్యక్తిగత రక్షణ పరికరాలు, పర్యవేక్షణ సహాయాలు అందుతాయన్నారు. గత ఐదేళ్లలో అణు విద్యుత్ ప్లాంట్ నిర్వహణ వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగలేదని డాక్టర్ జితేంద్ర సింగ్ తన సమాధానంలో వివరించారు.

ఆహ్వానం
తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో
మహాకవి సినారె కళాపీఠం
సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ



పద్మభూషణ్, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత
మహాకవి డా॥ సి.నారాయణ రెడ్డి గారి
92 వ జయంతి సందర్భంగా
తెలంగాణ రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారాల ప్రదానం

ముఖ్య అతిథి : డా॥ సి. లక్ష్మారెడ్డి గారు
మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల శాసనసభ్యులు
సభాధ్యక్షులు : డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖకవి
తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు
గౌరవ అతిథి : శ్రీ బాద్మి శివకుమార్ గారు
తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలి అధ్యక్షులు
ఆత్మీయ అతిథి : శ్రీమతి చిగుళ్ళపల్లి పద్మలీల గారు
అధ్యక్షులు, జాతీయ సాహిత్య పరిషత్తు, జడ్చర్ల
సభా సమన్వయం డా॥ పోరెడ్డి రంగయ్య గారు
అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ

వేదిక: ప్రేమ్‌రంగా గార్డెన్స్, గంగాపురం రోడ్, జడ్చర్ల
తేది: 30-07-2023 (ఆదివారం) సమయం: ఉ॥ 10.00 గం॥లకు

ఆహ్వానించువారు
మల్లెకేడి రాములు అధ్యక్షులు
మహాకవి సినారె కళాపీఠం సెల్: 8897726645

ప్రత్యేక పురస్కార స్వీకర్తలు
శ్రీ సుదర్శనం వేణుశ్రీ గారు
డా॥ రాయారావు సూర్యప్రకాశ్ రావు గారు

తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి జిల్లాల వారీగా
పురస్కార స్వీకర్తలు

నల్లగొండ : శ్రీ గురిజాల రామశేషయ్య గారు
కరీంనగర్ : డా॥ మచ్చ హరిదాసు గారు
వరంగల్ : డా॥ టి. శ్రీరంగస్వామి గారు
మెదక్ : శ్రీ కందుకూరి శ్రీరాములు గారు
ఖమ్మం : శ్రీ ఎన్.సిహెచ్. చక్రవర్తి గారు
నిజామాబాద్ : శ్రీమతి పొద్దుటూరి మాధవీలత గారు
హైదరాబాద్ : శ్రీ కొరుప్రోలు మాధవరావు గారు
మహబూబ్‌నగర్ : శ్రీ ఎన్వీ. రఘువీర్‌ప్రతాప్ గారు
రంగారెడ్డి : శ్రీ తగుళ్ళ గోపాల్ గారు
ఆదిలాబాద్ : శ్రీ తోకల రాజేశం గారు

# దేశంలో అణు ప్రమాదాలకు సరైన, తగినంత బీమా రక్షణ ఉంది కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 27:దేశంలో అణు ప్రమాదాలకు సరైన, తగినంత బీమా రక్షణ ఉందని కేంద్ర శాస్త్ర సాంకేతిక, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్, అణుశక్తి, అంతరిక్ష వ్యవహారాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత)డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో అణు ప్రమాదాల వల్ల ప్రజలకు కలిగే నష్టాన్ని భర్తీ చేయడానికి, తగినంత పరిహారం చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డామేజ్ (సిఎల్ఎన్డీ) చట్టం 2010 ని రూపొందించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. చట్ట నిబంధనల ప్రకారం ప్రమాదానికి సంబంధిత ప్లాంట్ నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి వివరించారు.ప్రమాదం జరిగినప్పుడు తన బాధ్యత నిర్వర్తించడానికి నిర్వాహకులు తగినంత భీమా లేదా ఆర్థిక సెక్యూరిటీ లేదా రెండింటిని కలిపి నిర్వహించాల్సి ఉంటుంది. ఈ చట్టం ప్రతి అణు సంఘటనకు అణు ఆపరేటర్ బాధ్యతను కూడా పరిమితం చేస్తుంది.

తగినంత భీమా లేదా ఆర్థిక సెక్యూరిటీ లేకుండా అణు సౌకర్యాలు నిర్వహించడానికి ఎటువంటి అనుమతి ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఆపరేటర్ చెల్లుబాటు వ్యవధి ముగిసేలోపు ఎప్పటికప్పుడు బీమా పాలసీ లేదా ఆర్థిక సెక్యూరిటీలను పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ అయ్యాయని మంత్రి తెలియజేశారు.

సిఎల్ఎన్డీ చట్టం 2010 ప్రకారం నిర్దేశించబడిన బాధ్యత ప్రకారం బీమాను అందించడానికి 12 జూన్ 2015న ఉఎఅ-తీవ తో సహా ఇతర భారతీయ బీమా సంస్థలతో కలిసి 1500 కోట్ల రూపాయలతో ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ ఏర్పాటయింది. ఆపరేటర్ల బాధ్యతకు కవరేజీని అందించడంతో పాటు సరఫరాదారులు (జాతీయ, అంతర్జాతీయ) నిర్వహించాల్సిన బాధ్యతలు కూడా ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ పరిధిలోకి వస్తాయి. ఉఎఅ-ఖీవతో పాటు అనేక ఇతర భారతీయ బీమా కంపెనీలు ప్రస్తుతం ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ లో భాగస్వాములుగా ఉన్నాయి.

సిఎల్ఎన్డీ చట్టం 2010 ప్రకారం సంక్రమించిన అధికారాలు ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం కాలానుగుణంగా ఆపరేటర్ బాధ్యత మొత్తాన్నిసమీక్షించడానికి హక్కు కలిగి ఉంటుంది. అవసరమైతే, ఎక్కువ పరిహార మొత్తాన్ని నిర్ణయించవచ్చు.

2016లో సప్లిమెంటరీ కాంపెన్సేషన్ (అూఅ) కన్వెన్షన్‌ను భారత దేశం ఆమోదించింది.సప్లిమెంటరీ కాంపెన్సేషన్ వల్ల రెండు అంచెల వ్యవస్థ అమల్లోకి వస్తుంది. కనీసం మూడు వందల మిలియన్ల వరకు ఎస్డీఆర్ పరిహారం లభించేలా చూడడానికి చర్యలు అమలు జరుగుతాయి. ప్రమాద జరిగినప్పుడు సంబంధిత ప్లాంట్ తన ఉత్పత్తి సామర్థ్యం ఐక్యరాజ్య సమితి అంచనా రేటు ఆధారంగా పరిహారాన్ని చెల్లించేలా చూసేందుకు చర్యలు అమలు జరుగుతాయి.

# బొగ్గు రవాణాలో వేగం పెంచడం కోసం 13 రైల్వే లైన్లు నిర్మాణంలో ఉన్నాయి

న్యూఢిల్లీ, జులై 27:కేంద్ర ప్రభుత్వం, బొగ్గు రంగంలో అనేక విధాన సంస్కరణలు తీసుకొచ్చింది.

దేశంలో బొగ్గు రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి రైల్వే మంత్రిత్వ శాఖతో బొగ్గు మంత్రిత్వ శాఖ సమన్వయం చేసుకుంటోంది. రైల్వే మంత్రిత్వ శాఖ సహకారంతో 13 రైల్వే లైన్లు నిర్మిస్తున్నారు, ప్రస్తుతం అవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి.

బొగ్గు రవాణాలో 1బీటీ యాంత్రిక నిర్వహణ సామర్థ్యాన్ని సాధించడానికి, 885 ఎంటీ సామర్థ్యంతో మొత్తం 67 మొదటి మైలు అనుసంధాన (ఎఫ్ఎంసీ) ప్రాజెక్టులను 3 దశల్లో చేపట్టడం జరిగింది. పీఎం గతి శక్తి లక్ష్యానికి అనుగుణంగా, బహుళ స్థాయి అనుసంధానాన్ని అభివృద్ధి చేయడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ రూ.26,000 కోట్లతో రైల్వే ప్రాజెక్టులను చేపట్టింది.రైల్వే, విద్యుత్, బొగ్గు శాఖలు, రాష్ట్రాలతో కలిపి ఒక ఉప సంఘాన్ని సృష్టించడం జరిగింది. బొగ్గు లభ్యతను బట్టి బోగీల సరఫరాను ఈ ఉప సంఘం నిర్ధరిస్తుంది. కంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని అందించారు.

# బొగ్గు ధరల్లో భారీ తగ్గుదల- 33.8 శాతం క్షీణించిన జాతీయ బొగ్గు సూచీ

న్యూఢిల్లీ, జులై 27:జాతీయ బొగ్గు సూచీ (ఎన్‌సీఐ), 2023 మే నెలలో 33.8% భారీ తగ్గుదలతో 157.7 పాయింట్ల వద్దకు దిగి వచ్చింది. 2022 మే నెలలో అది 238.3 పాయింట్ల వద్ద ఉంది. మార్కెట్‌లో బొగ్గు సరఫరాను ఈ సూచిక ప్రతిబింబిస్తుంది, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగల బొగ్గు లభ్యతను నిర్ధరిస్తుంది.

నాన్-కోకింగ్ కోల్ విషయంలో, ఎన్‌సీఐ 2023 మే నెలలో 147.5 పాయింట్ల వద్ద ఉంది, 2022 ఇది మే నెలతో పోలిస్తే 34.3% క్షీణించింది. కోకింగ్ కోల్ సూచీ 2023 మే నెలలో 32.6% తగ్గుదలతో 187.1 పాయింట్ల వద్ద ఉంది. 2022 జూన్‌లో 2022లో 238.8 పాయింట్లకు చేరుకున్న ఎన్‌సీఐ, రికార్డ్ గరిష్ట స్థాయిని నమోదు చేసింది. ఆ తర్వాతి నెలల్లో సూచీ క్షీణించింది. ఇది భారత మార్కెట్‌లో సమృద్ధిగా ఉన్న బొగ్గు నిల్వలను సూచిస్తుంది.ప్రకటించిన బొగ్గు ధరలు, వేలం ధరలు, దిగుమతి ధరలు సహా అన్ని రకాల అమ్మకాల మార్గాల నుంచి బొగ్గు ధరలను కలిపే ధరల సూచిక ఈ జాతీయ బొగ్గు సూచీ. 2017 -18 ఆర్థిక సంవత్సరం ప్రాతిపదికన దీనిని ప్రారంభించారు. ఇది విశ్వసనీయ సూచికగా పని చేస్తుంది, బొగ్గు ధరల్లో హెచ్చుతగ్గులపై విలువైన గణాంకాలను అందిస్తుంది.దీనికి అదనంగా, బొగ్గు వేలంలో పలికే అధిక ధర, పరిశ్రమ నాడి తెలుపుతుం ది. బొగ్గు వేలంలో ధరలు తగ్గితే, మార్కెట్‌లో తగినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని అర్థం. బొగ్గుపై ఆధారపడిన వివిధ రంగాలకు స్థిరమైన సరఫరాకు ఈ నిల్వలు భరోసా ఇస్తాయి. ఇది భారతదేశ మొత్తం ఇంధన భద్రతకు దోహదపడుతుంది.ఎన్‌సీఐ ఎంత తగ్గితే, అంత సమతౌల్య మార్కెట్ ఉన్నట్లు గుర్తు. సరఫరా, డిమాండ్‌ను ఇది సమం చేస్తుంది. తగినంత బొగ్గు లభ్యతతో, దేశంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే కాకుండా, దీర్ఘకాలిక ఇంధన అవసరాలకు మద్దతుగా నిలుస్తుంది. తద్వారా, స్థిరమైన బొగ్గు పరిశ్రమను నిర్మిస్తుంది.

# సైనిక తపాలా సేవల విభాగం ద్వారా భారత సైన్యంలో మొట్టమొదటి ఆధార్ కేంద్రం ఏర్పాటు - తపాలా శాఖ చొరవ



న్యూఢిల్లీ, జులై 27:భారత సైన్యం కోసం మొట్టమొదటి శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని (పీఏఈసీ) ఈ నెల 25న న్యూఢిల్లీలోని 'సెంట్రల్ బేస్ పోస్టాఫీసు'లో (సీబీపీవో) ప్రారంభించారు. తపాలా విభాగం డైరెక్టర్ జనరల్ శ్రీ అలోక్ శర్మ, క్వార్టర్‌మాస్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజిందర్ దేవన్ కలిసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. సైనిక తపాలా సేవల విభాగం అదనపు డీజీ, మేజర్ జనరల్ ఏఎం ఖాన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

దేశంలోని 48 ప్రాంతాల్లో ఉన్న ఫీల్డ్ తపాలా కార్యాలయాల (ఎఫ్‌పీవో) ద్వారా పీఏఈసీలు సేవలు అందిస్తాయి. త్రివిద దళాల సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఆధార్ సంబంధిత సేవలను ఇవి అందిస్తాయి. అన్ని కమాండ్ ప్రధాన కార్యాలయాలు, కార్ప్స్ ప్రధాన కార్యాలయాలు, ఎంపిక చేసిన ఎఫ్‌పీవోల్లో పీఏఈసీ సేవలు లభిస్తాయి.

పీఏఈసీలకు శిక్షణ, పరికరాలు, సాంకేతికత మద్దతును తపాలా విభాగం, ఉడాయ్ అందిస్తాయి. ఈ 48 పీఏఈసీలు ఫీల్డ్, పీస్ స్థానాలు రెండింటిలోనూ పనిచేస్తాయి.

కొత్త సేవ ప్రారంభోత్సవం సందర్భంగా, ఆర్మీ పోస్టల్ సర్వీస్ కార్ప్స్‌కు పోస్టల్ సేవల డైరెక్టర్ జనరల్ ఎ క్యూఎంజీ శుభాకాంక్షలు తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని ఎఫ్‌పీవోల ఏర్పాటు ద్వారా ఈ సేవలను విస్తరించాలని, దానివల్ల సైనికులు తమ ప్రాంతాల్లోనే ప్రభుత్వ సేవలను పొందేందుకు వీలు కలుగుతుందని కూడా ఆశాభావం వ్యక్తం చేశారు.

క్యూఎంజీ, ఏపీఎస్ అదనపు డీజీ, ఏపీఎస్ అధికారులు పోస్టల్ విభాగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కాన్‌బెరాలో 8వ భారత్- ఆస్ట్రేలియా రక్షణ విధాన చర్చల నిర్వహణ

న్యూఢిల్లీ, జులై 27:8వ భారత్- ఆస్ట్రేలియా రక్షణ విధాన చర్చలు (డిపిటి)ను 24-25 జులై 2023న ఆస్ట్రేలియాలోని కాన్‌బెరాలో నిర్వహించారు. రక్షణ విధాన చర్చలకు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రత్యేక సలహాదారు శ్రీమతి నివేదిత శుక్లా వర్మ, రక్షణ శాఖ తాత్కాలిక డిప్యూటీ కార్యదర్శి స్టీవెన్ మూర్ కలిసి అధ్యక్షత వహించారు.

రక్షణ విధాన చర్చల సందర్భంగా ఇరు పక్షాలూ కూడా రెండు దేశాల మధ్య గల ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని సమీక్షించి, ద్వైపాక్షిక రక్షణ కార్యకలాపాలను మరింత వృద్ధి చేసేందుకు, బలోపేతం చేసేందుకు నూతన చొరవలను అన్వేషించారు. రక్షణ పరికరాల సహ అభివృద్ధి, సహ ఉత్పత్తిలో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు మార్గాలను గుర్తించడంపై చర్చలు దృష్టి పెట్టాయి. పరస్పర విశ్వాసం, అవగాహన, సాధారణ ప్రయోజనాలు, న్యాయపాలన, ప్రజాస్వామిక, పంచుకున్న విలువల ఆధారంగా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు తమ నిబద్ధతను ఇరు పక్షాలూ పునరుద్ఘాటించాయి. నౌకా నిర్మాణం, నిర్వహణ ప్రణాళికలలో ఆస్ట్రేలియా సాయుధ దళాలకు సహకరించే సామర్థ్యాన్ని, యోగ్యతను భారతీయ రక్షణ పరిశ్రమ కలిగి ఉన్న సంభావ్యతను భారతీయ పక్షం పట్టి చూపింది.

భారత్- ఆస్ట్రేలియాలు 2020 జూన్ నుంచి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ భాగస్వామ్యానికి రక్షణ అన్నది కీలక స్తంభం. భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్యం స్వేచ్ఛాయుతమైన, బహిరంగ, సమ్మిళిత, సుసంపన్న ఇండో -పసిఫిక్ ప్రాంతపు భాగస్వామ్య దార్శనికతపై ఆధారపడి ఉంది. ఇరుదేశాలూ మంత్రిత్వ స్థాయిలో 2+2 మెకానిజంను కలిగి ఉన్నాయి. 8వ డిపిటి సెప్టెంబర్ 2021లో నిర్వహించిన తొలి 2+2 ఫలితాలను సమీక్షించింది. భూజలాధ్యయన (హైడ్రోగ్రాఫీ) ఒప్పందాన్ని త్వరితగతిన ఖరారు చేసేందుకు ఇరు పక్షాలూ అంగీకరించాయి. ఇరు పక్షాల ప్రయోజనాలకు సంబంధించిన భౌగోళిక-రాజకీయ పరిస్థితిని, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నాయి.

# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, జులై 27::(నేటినిజం ప్రతినిధి): వరద బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని పెద్ద వంగర మండలం, పోచంపల్లిలో వరదలో కొట్టుకుపోయి చనిపోయిన అన్నదమ్ములు పిండి యాకయ్య, పిండి శ్రీనివాస్ కుటుంబాలను మంత్రి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి, బాధిత కుటుంబాలకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. అలాగే ప్రభుత్వం నుంచి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇప్పిస్తానని మంత్రి వారి కుటుంబాలకు హామీ ఇచ్చారు.

కాగా, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అధైర్య పడొద్దని.. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరదల



పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు, సంబధిత అధికారులతో మాట్లాడుతూ నీట మునిగిన ప్రాంతాల పరిస్థితులపై ఆరా తీస్తున్నారు.

వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల్లో చిక్కుకుపోయిన వారిని రక్షిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు అధైర్య పడొద్దు, ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టిందన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, నీరు అందించడంతోపాటు పునరావాసం ఏర్పాట్లు చేశామని వెల్లడించారు

# కేంద్రం సకాలంలో జోక్యం చేసుకోవడంతో తగ్గుముఖం పట్టిన ఎడిబుల్ ఆయిల్స్ ధరలు

న్యూఢిల్లీ, జులై 27:అంతర్జాతీయ ధరల తగ్గుదల పూర్తి ప్రయోజనాలను అంతిమ వినియోగదారులకు అందజేయడానికి భారత ప్రభుత్వం దేశీయంగా ఎడిబుల్ ఆయిల్స్ రిటైల్ ధరలను నిశితంగా పరిశీలిస్తోంది. ప్రముఖ ఎడిబుల్ ఆయిల్ అసోసియేషన్‌లు మరియు పరిశ్రమలతో రెగ్యులర్ సమావేశాలు నిర్వహించబడతాయి. ఇందులో అంతర్జాతీయ ధరల తగ్గుదలకు అనుగుణంగా రిటైల్ ధరలను తగ్గించాలని వారికి సలహా ఇస్తారు.

ఇంకా, దేశీయ మార్కెట్లో ఎడిబుల్ ఆయిల్స్ ధరలను నియంత్రించడానికి మరియు తగ్గించడానికి, భారత ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చేపట్టింది:

క్రూడ్ పామ్ ఆయిల్, క్రూడ్ సోయాబీన్ ఆయిల్ మరియు క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక సుంకాన్ని 2.5% నుండి సున్నాకు తగ్గించారు. నూనెలపై అగ్రి-సెస్‌ను 20% నుంచి 5%కి తగ్గించారు. డిసెంబర్ 30, 2022న ఈ విధి విధానం 31 మార్చి, 2024 వరకు పొడిగించబడింది.

శుద్ధి చేసిన సోయాబీన్ నూనె మరియు శుద్ధి చేసిన సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక సుంకం 32.5% నుండి 17.5%కి తగ్గించబడింది మరియు 21.12.2021న శుద్ధి చేసిన పామాయిల్‌లపై ప్రాథమిక సుంకం 17.5% నుండి 12.5%కి తగ్గించబడింది. ఈ డ్యూటీ 31 మార్చి, 2024 వరకు పొడిగించబడింది.ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు శుద్ధి చేసిన పామాయిల్‌ల ఉచిత దిగుమతిని పొడిగించింది.

20.07.2023 నాటికి, క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, క్రూడ్ పామ్ ఆయిల్ మరియు రిఫైన్డ్ పామ్ ఆయిల్స్ వంటి ప్రధాన ఎడిబుల్ ఆయిల్‌ల అంతర్జాతీయ ధరలు గత సంవత్సరం నుండి భారీగా తగ్గాయి. ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాల కారణంగా, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్ మరియు ఆర్‌బిడి పామోలియన్ రిటైల్ ధరలు ఏడాదిలో వరుసగా 29.04%, 18.98% మరియు 25.43% తగ్గాయి.

ప్రభుత్వం తీసుకున్న తాజా చొరవలో రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ మరియు రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 15.06.2023 నుండి 17.5% నుండి 12.5%కి తగ్గించారు.

వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మేరా గాంవ్ మేరీ ధరోహర్ ప్రత్యేక చొరవను ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, జులై 27: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గురువారం నాడు కేంద్ర హోం ఒ సహకారశాఖ మంత్రి శ్రీ అమిత్ షా మేరా గాంవ్ మేరీ ధరోహర్ (నా గ్రామం నా వారసత్వం) పేరిట ప్రత్యేక చొరవను ప్రారంభించనున్నారు. ఇది సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సాంస్కృతిక మ్యాపింగ్ చేపట్టిన దేశవ్యాప్త చొరవ ఇది. కుతుబ్ మినార్ వద్ద సాయంత్రి 7 గంటల నుంచి భారీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ షోను వర్చువల్ వేదిక ద్వారా శ్రీ అమిత్ షా అధికారికంగా ప్రారంభిస్తారు. ఈ వర్చువల్ వేదిక ష్ట్రబిబిజూబ://ఎణఎట.ణనీల.తిని ద్వారా భారతీయ గ్రామాలతో ప్రజలను అనుసంధానం చేస్తుంది.

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మేరా గాంవ్ మేరీ ధరోహర్ (ఎంజిఎండి) ప్రాజెక్టును సాంస్కతిక మ్యాపింగ్ పై జాతీయ మిషన్ కింద ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ సమన్వయంతో చేపట్టింది. దేశంలో 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల వ్యాప్తంగా ఉన్న 6.5 లక్షల గ్రామాలను సమగ్రమైన వర్చువల్ ప్లాట్‌ఫాంపై సాంస్కృతికంగా మ్యాప్ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఎంజిఎండి ద్వారా ప్రజలు విభిన్నమైన, చైతన్యవంతమైన భారతీయ సాంస్కృతిక వారసత్వంలో ప్రజలు మునిగేందుకు అవకాశం కలుగుతుంది. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న కీలక భావన, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల సద్భావనను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధికి, సామాజిక సమరసత, గ్రామీణ సమాజాల కళాత్మక అభివృద్ధికి మార్గం సుగమం చేయడం.

ఉదయం 11గంటల నుంచి రాత్రి 10 గంటలవరకు న్యూఢిల్లీలోని కుతుబ్‌మినార్ వద్ద రేపు ప్రారంభ కార్యక్రమం జరుగనుంది. భారతీయ గ్రామాల గుండా వర్చువల్‌గా ప్రయాణించేందుకు. అన్వేషించేందుకు సందర్శకులకు అవకాశాన్ని కల్పిస్తామని ప్రారంభ కార్యక్రమం హామీ ఇస్తోంది. ప్రతి గ్రామం అందించే సాంస్కృతిక అద్భుతాల ఆకర్షణీయమైన సంగ్రహావలోకాన్ని ప్రదర్శిస్తూ ఎగ్జిబిషన్, స్టాళ్ళు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 వరకు తెరిచే ఉంటాయి. ఉదయం 7 గంటలకు మొదలుకానున్న ప్రారంభ కార్యక్రమం కుతుబ్ మినార్‌పై ప్రొజెక్షన్ మ్యాపింగ్ షోను, ఎంపిక చేసిన కొన్ని భారతీయ గ్రామాలకు సంబంధించిన భిన్న ఇతివృత్తాలను వివరిస్తుంది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక మంత్రిత్వ శాఖల మంత్రులు, ఇతర గౌరవ అతిథులు హాజరుకానున్నారు.

మన సాంస్కృతిక మూలాలతో అనుసంధానాన్ని మరింత తీవ్రతరం చేసే స్ఫూర్తిదాయకమైన వివరణను ఎంజిఎండి ప్రారంభ ఫిల్మ్ అందించనుంది. వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తుల మధ్య సంవాదం కూడా ఈ కార్యక్రమంలో భాగం. భారతీయ గ్రామాల మనసులు, ఆత్మలతో సంభాషించే ప్రత్యేక అవకాశాన్ని శ్రీ అమిత్ షా అందిస్తున్నారు. ఈ భౌతిక సంవాదానికి రేడియో ఛానెల్ ఫీవర్ - 104.8 ఆర్‌జె శరత్ మోడరేట్ చేస్తారు. ఈ ప్రారంభ కార్యక్రమం జావేద్ ఆలీ, అన్వేష వంటి ప్రముఖ కళాకారుల సంగీత కచ్చేరీతో ముగియనుంది.

సాంస్కృతిక మ్యాపింగ్ పై జాతీయ మిషన్ (ఎన్ ఎం సిఎం) మార్గదర్శకత్వంలో ఎంజిఎండిని భారతదేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలలో గల 6.5 లక్షల గ్రామాలను సాంస్కృతికంగా మ్యాప్ చేసే లక్ష్యంతో ప్రారంభిస్తున్నారు. తద్వారా భారత-దేశ భిన్న, సుసంపన్న సంస్కృతితో మమేకం అయ్యేందుకు ప్రపంచానికి అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ సమగ్ర పోర్టల్ ప్రతి గ్రామానికి సంబంధించిన భౌగోళిక ప్రదేశం, జనాభా అంశాలు, సంప్రదాయ దుస్తుల, ఆభరణాల, కళల, చేతిపనుల, ఆలయాల, జాతరల, పండుగలు సహా పలు అంశాలపై వివరణతో కూడిన అత్యవసర సమాచారాన్ని సమాచారాన్ని ప్రదర్శిస్తుంది. దేశంలోని ప్రతి గ్రామాన్ని కనుగొనడం, అన్వేషించడం, పరిశోధించడం, వర్చువల్‌గా సందర్శించడానికి ఇది వన్-స్టాప్ గమ్యస్థానంగా ఉంటంది. అంతేకాకుండా, తమ డిజిటల్ గ్రామ ప్రయాణాలను ప్రారంభించేవారికి ప్రోత్సాహకాల వంటివాటిని సంపాదించడానికి అవకాశం ఉంది.

# కలెక్టర్ పమేలా సత్పతితో బ్రిటిన్ డిప్యూటీ హై కమిషనర్ భేటీ

నల్గొండ, జులై 27: బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఒవెన్ యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో భేటీ అయ్యారు. గురువారం జిల్లా సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఛాంబర్ లో కలిశారు. జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా శాలువా కప్పి మొక్క బహుకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును హైకమిషనర్ కు వివరించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరు, పలు దేశాలకు ఆదర్శంగా ఉందని బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఒవెన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ అడ్వైజర్ నళినీ రఘురామన్, ప్రోటోకాల్ ఆఫీసర్ ఖాజామైనుద్దీన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, యాదగిరి గుట్ట తహసిల్దార్, డీపీఎం తదితరులు ఉన్నారు. అంతకుముందు బ్రిటన్ హై కమిషనర్ యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కేంద్రీయ విద్యాలయాల్లో ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య- వీణ రోటే



నల్గొండ, జులై 27: దేశంలో కేంద్రీయ విద్యాలయాల్లో అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ కెవి బొల్లారం ప్రిన్సిపల్ వీణ రోటే అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి పట్టణ కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో జాతీయ విద్యా విధానం 2020 పురస్కరించుకొని నిర్వహించిన మూడో వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని కేంద్రీయ సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన మెరుగైన విద్యను అందించడమే కేంద్రీయ విద్యాలయాల లక్ష్యమని అన్నారు. దేశవ్యాప్తంగా 1250 కేంద్రీయ విద్యాలయాలు, ఇతర దేశాల్లో మూడు కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయన్నారు.

నూతన విద్యా విధానంలో భాగంగా ప్రవేశ వయస్సు పునర్వ్యవస్థీకరణ, నైపుణ్య విద్యా ప్రేరణ, బాల వాటికలో ప్రవేశం విద్యాప్రవేశం జాతీయ పాఠ్యప్రణాళిక, ఫ్రేమ్ వర్క్ నైపుణ్య విషయం తల్లిదండ్రుల భాగస్వామ్యం బోధన పరమైన మార్పు ఉపాధ్యాయులకు శిక్షణ ఈ-విద్య 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా సమగ్ర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రంగాల్లో విద్యా విధానాలకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ నల్లగొండ ప్రిన్సిపాల్ నాగభూషణం, సెయింట్ ఎలిజబెత్ పాఠశాల ప్రిన్సిపల్ నన్ లాలి, న్యూ డైమెన్షన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత రెడ్డి, పాఠశాల సిబ్బంది అరుణ్ కుమార్, శర్వాణి, ప్రశాంతి, రెహనా, శిరీష, మమత, సఫియా, రమేష్, ఆనంద్, రాజకుమారి, ఫయాజ్, తదితరులున్నారు.

# క్రిస్టియన్లకు సమాధుల స్థలాన్ని కేటాయించిన చింతా ప్రభాకర్



సంగారెడ్డి, జూలై 27 (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాల్ లో సంగారెడ్డి పట్టణానికి చెందిన 6 ఎకరాల క్రిష్టియన్ స్మశాన వాటిక స్థలం పత్రాలను చింతా ప్రభాకర్ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు తో కలసి మంత్రి హరీష్ రావు క్రిష్టియన్ మతపెద్దలకు అందజేశారు. ఇండిపెండెంట్ సంఘాల క్రిస్టియన్లకు స్మశాన వాటిక స్థలం కేటాయింపుకై ముందుగా మాట ఇచ్చిన ప్రకారం గురువారం నాడు మంత్రి హరీష్ రావు చేతుల మీదగా స్థల ప్రొసీడింగ్ ను సంగారెడ్డి మత పెద్దలకు అందజేశారు. స్మశాన వాటిక స్థలం కోసం ఎంతగానో కృషి చేసిన చింతా ప్రభాకర్ గారికి క్రిష్టియన్ మత పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మంత్రి ప్రత్యేక దృష్టితో సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం సమపాలనలో జరుగుతుంది అని అన్నారు. అన్ని కులాలకు పెద్ద పీట వేస్తూ వారి అవసరాలు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి హరీష్, కేసిఆర్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కేఆర్ జాన్, పాల్, జాన్ భాస్కర్, సురేష్ , అమృత్ రాజ్, ఆశీర్వాదం, భాస్కర్, కుమార్, సంగారెడ్డి క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు సంగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్



సంగారెడ్డి, జూలై 27 (నేటినిజం ప్రతినిధి): జిల్లా కేంద్రంలో గుర్తించిన పురావస కేంద్రాలలో అవసరమైన అన్ని వసతి సౌకర్యాలు ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ సుజాతకు ఆదేశించారు.

గురువారం ఆయన సంగారెడ్డి లో గుర్తించిన పునరావాస కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. టీఎన్జీవో భవన్, రెవిన్యూ గెస్ట్ హౌస్ లను పునరావాస కేంద్రాలకు సిద్ధం చేశామని తెలిపారు. ఆయా పునరావాస కేంద్రాలలో ఎంతమంది ఉండడానికి వీలుగా ఉంటుంది, భోజనం వండడానికి వీలవుతుందా, తాగునీటి వసతి, మరుగుదొడ్లు ఉన్నాయా అంటూ కమిషనర్ ను ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఆయన కమిషనర్ కు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులలో పరావాస కేంద్రాలకు తరలించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలన్నారు. పునరావాస కేంద్రానికి ఆయా భవనాలు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉన్నాయని కమిషనర్ తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత, తదితరులు వున్నారు

# రానున్న 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి... జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, జులై 27:(నేటినిజం ప్రతినిధి):గురువారం ఊసలపల్లి వద్ద రామయంపేట్ - మెదక్ రహదారి హై వే రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వర్షాలకు రహదారి కి అంతరాయం కలగడం తో పైప్లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని అధికారులు ఆదేశించారు.మెదక్ మండలం నాయక్ చెరువు వరద ఉధృతిని పరిశీలించారు చెరువుకట్టు తెగే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం గా వుండి తగు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో మరో 24 గంటలు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు . వర్షాలకు రోడ్లు చెరువులు కుంటలకు వరద వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల సౌకర్యం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ,ఫోన్ నెం 9391942254 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు విద్యుత్ శాఖ కార్యాలయంలోనూ కరెంటు సమస్యలకు కంట్రోల్ రూమ్ ,7901677782 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు. మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఎంఆర్ఓ శ్రీనివాస్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# వర్షాల నేపత్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## -వేములవాడలో ఎస్పీ క్షేత్ర స్థాయి పర్యటన



రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగాఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జలమయమయ్యే ప్రాంతాలలోని ప్రజలను పునరావాస కేంద్రానికి తరలిస్తున్నామన్నారు.

ప్రజలు ప్రమాదాల భారిన పడకుండా వంతెనలపై రాకపోకలను నిషేధించి బారికేడ్లు,ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు.

ఎలాంటి ఆటంకాల కలగకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 12 మందితో కూడిన జిల్లా డీఆర్ ఎఫ్ టీమ్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది అని అన్నారు.

పిల్లలు, యువకులు సెల్ఫీలు తీసుకోవడానికి,ఈతలు కొట్టడానికి నీటి ప్రవాహాల దగ్గరికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు.

విపత్కర సమయాల్లో సహాయం కోసం డయల్100కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# ఈ.డి.డి జాబితా మేరకు వారంలోపు ప్రసూతి అయ్యే గర్భిణులను ఆసుపత్రికి ముందస్తు షిఫ్ట్ చేయాలి - మంత్రి తన్నీరు హరీష్ రావు

-అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి

- పూర్తిగా, పాక్షికంగా నిండిన చెరువుల నివేదికను ఇవ్వాలి.

-ఎలాంటి ప్రాణ నష్టం, డ్యామేజస్ జరక్కుండా అందరూ టీం గా పని చేయాలి.

-వాటర్ ఫ్లో అవుతున్న రోడ్లు, కల్వర్టులు, చెరువుల వద్ద పకడ్బందీగా సెక్యూరిటీని ఏర్పాటు చేయాలి.

సంగారెడ్డి జూలై 27 (నేటి నిజం ప్రతినిధి): రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు అందరూ అన్నివేళలా అప్రమత్తంగా ఉండా లని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీర్ హరీష్ రావు ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్,పోలీస్, వైద్య ఆరోగ్య,రెవెన్యూ శాఖల అధికారులతో వర్ష ప్రభావం, చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల లో నీటిమట్టాలు, చేపట్టిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ రోజు, రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏలాంటి ప్రాణ నష్టం జరగకుండా, ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నివేళలా అందుబాటులో ఉండాలన్నారు. అన్ని చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, ఏదేని సమస్య ఉన్నట్లయితే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, చెరువుల వద్ద, ఓవర్ ఫ్లో అవుతున్న రోడ్లు, బ్రిడ్జ్ ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎవరిని ఆ వైపు పోనివ్వరాదని సూచించారు. శిధిలావస్థ, నానిన, పురాతన భవనాలలో ఉన్న వారిని, లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ డి డి జాబితా మేరకు వారం రోజుల లోపు డెలివరీ అయ్యే గర్భిణులను వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా దగ్గరలోని ఏరియా ఆసుపత్రి, సి హెచ్ ఎస్, జిల్లా ఆసుపత్రి, ఎం సి హెచ్ లకు షిఫ్ట్ చేయాలని మంత్రి సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉంచాలన్నారు.

సింగూర్ ప్రాజెక్టులో నీటిమట్టం నిల్వల గురించి నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ ను ఆరా తీశారు. ఇంకా 7.23 టీఎంసీల నీరు చేరితే పూర్తి స్థాయిలో నిండు తుందని అజయ్ కుమార్ తెలిపారు. నిండటానికి రెండు మూడు టీఎంసీల నీటికీ ముందే గేట్లను నెమ్మది నెమ్మదిగా ఎత్తాలని మంత్రి సూచించారు. నల్ల వాగు ప్రాజెక్ట్, నారింజ వాగు లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న, కూలిన గృహాల వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని కలెక్టర్లకు సూచించారు. అధిక వర్షాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి డ్యామేజెస్, ప్రాణ నష్టం జరగకుండా అందరం కలిసి టీం వర్క్ గా చేద్దామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ అన్ని చెరువులను బండ్ వాక్ చేసి తనిఖీ చేస్తున్నామని, బుంగ పడ్డ ఒక చెరువు కు, చిన్న చిన్న రిపేర్లు గల 3 చెరువులకు మరమ్మత్తులు చేశామని, ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేస్తున్నామని మంత్రికి చెప్పారు. ఓవర్ ఫ్లో అవుతున్న రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, చెరువుల వద్ద పూర్తిస్థాయిలో నిఘా పెట్టామని తెలిపారు. సింగూర్ ప్రాజెక్టులో ఇంకా 7.23 టీఎంసీలు ఖాళీగా ఉందని తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం మొత్తం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు చోట్ల రోడ్లపై నీరు ఓవర్ ఫ్లో అవుతుందని, ఆయా రోడ్లను బ్లాక్ చేసామని, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. పోలీస్ యంత్రాంగం అన్ని విధాల అప్రమత్తంగా ఉన్నామని మంత్రికి తెలిపారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా నుండి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ప్రజా ప్రతినిధులు, నీటిపారుదల, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక పరిష్కారం లేకపోవడం వల్లే వేములవాడ జలదిగ్బంధం

--కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

--పలు కాలనీలను సందర్శించిన ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేట నిజం ప్రతినిధి): దీర్ఘకాలిక పరిష్కారం లేకపోవడం వల్లే వేములవాడ జలదిగ్బంధంగా మారిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు.కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో నీట మునిగిన వేముల వాడ పట్టణంలోనిబుడగ జంగాల కాలనీ, సౌరాల కాలనీ, మల్లారం రోడ్ లో ఉన్న కాలనీలను గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ సందర్శిం చారు. ఈ సందర్భంగా భారీగా వరద నీరు చేరడంతో వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని ఆర్డీఓ, ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. కాలనిలో ఉంటున్న ప్రజలకు వసతులను కల్పించాలని కోరారు. బాధిత ప్రజలకు ఆది శ్రీనివాస్ తినడానికి పండ్లను, బిస్కెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి వర్షాలు కురవడం వల్ల వేములవాడ చుట్టూ రాకపోకలు బంద్ అయిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.

తండ్రి, కొడుకుల పాలన వల్లే ఇలాంటి ఇబ్బందులుతలెత్తాయని మండిపడ్డారు.స్థానిక శాసనసభ్యుడి వైఫల్యం కారణంగా వర్షం ధాటికి వేములవాడ చుట్టూ అష్టదిగ్బంధం అయ్యే పరిస్థితి దాపురించిందని

విమర్శించారు. ఈ ప్రభుత్వం వర్షాకాలం వచ్చినప్పుడల్లా చూడడం, వెళ్లడం తప్ప దీర్ఘకాలికంగా సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైం దని అన్నారు.

వర్షాకాలం వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతమైన బుడగ జంగాల కాలనీ, సౌరాల కాలనీలలో ప్రజలకు హామీ ఇవ్వడం, మర్చిపోవడం పరిపాటిగా మారిందన్నారు.

దిగువకు నీరును పంపకపోవడం వల్ల కాలనీలు మునిగిపోవడం జరుగుతుందని, కాబట్టి పూర్తి పరిష్కారం చేయలేకపోతున్నారన్నారు. వెంటనే ఈ ప్రభుత్వం వర్షాకాలం పోక ముందే సాంకేతికంగా దిగువకు వెళ్లే కాలనీలను వెడల్పు చేసి ఇలాంటి సంఘటనలు ఉత్పన్నం కాకుండా ఉంటుందని వారన్నారు. వర్షాకాలం వచ్చిందంటే వేములవాడ చుట్టూ ప్రక్కల అంతటా రాకపోకలు బంద్ అయ్యే పరిస్థితి ఉత్పన్నం అవుతున్నా యని గుర్తు చేశారు.

50 సంవత్సరాలుగా ఇక్కడ పరిపాలిస్తున్న తండ్రి, కొడుకుల పరిపాలన వైఫల్యం వలనే ఈ వర్షాకాలం వస్తే రాకపోకలు బంద్ అవుతున్నాయని, ప్రజలు గమనించాలని అన్నారు.

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి వచ్చే భక్తులకు, వేములవాడ నియోజకవర్గ నుండి వచ్చే ప్రజలకు, అనారోగ్యంతో హాస్పిటల్ కు వెళ్దామంటే రాకపోకలను ఎక్కడికక్కడ దిగ్బంధం చేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వారన్నారు. పరిపాలన వైఫల్యం వల్ల ఇలా జరుగుతుందని వాపోయారు.

వేములవాడ చుట్టూ లోలో వంతెనలు తప్ప, హై లెవెల్ వంతెనలు కట్టాలన్న ఆలోచన తండ్రి, కొడుకులకు రాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు కరోనా కష్టకాలంలో అందుబాటులో లేడని, వర్ష ప్రభావం ఉంటే పట్టణంలో హాయిగా విలాసవంతమైన జీవితం గడపడం అలవాటైపోయిందన్నారు. ఎమ్మెల్యే అనే పదం హోదాకు చిహ్నంగా వాడుకుంటున్నాడు తప్ప ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొనే పాపాన పోలేదని దుయ్యబట్టారు.వేములవాడకు కష్టాలు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని కోరారు. గ్రామాలలో నుండి భారీగా చేరిన వీడియోలు వస్తున్నాయని, వాటిని చుస్తే గోదావరిని తలపిస్తున్నాయని అన్నారు. మొన్ననే వరి నాట్లు వేసిన రైతుల పొలాలు మునిగిపోతున్నాయని, రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు.

# బదిలీపై వెళ్తున్న సీఐకు సన్మానించిన యువకులు



రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ సీఐ ఓ, వెంకటేష్ విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న టౌన్ సీఐ వెంకటేష్ కు నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు మర్యాద పూర్వకంగా కలిసి గజమాలలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ పోలీస్ శాఖలో సిఐ వెంకటేష్ బాధ్యత యుతంగా ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన చేసినటువంటి అమూల్యమైన సేవలను వారు కొనియాడారు. రాబోయే రోజుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో పోలీస్ శాఖలో మరిన్ని ఉన్నతమైన పదవులను చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆశించారు. అనంతరం బదిలీపై పట్టణానికి వచ్చినటువంటి నూతన సీఐ కరుణాకర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సుకుమార్, న్యాత నవీన్, జింక శ్రీధర్, అక్కి సునీల్,చింతలపల్లి సంతోష్, యూసుఫ్, రిక్కీ, రమేష్, హేమంత్, మరియు 50 మంది యువకులు పాల్గొన్నారు..

# స్వర్ణ ప్రాజెక్టను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్, జులై 27: భారీ వర్షాలకు నిర్మల్ జిల్లాలో నదులకు వరద పోటెత్తుతున్నది. నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎస్సారెస్పీ, కడెం, గడ్డెన్న, స్వర్ణ ప్రాజెక్ట లలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. స్వర్ణ ప్రాజెక్ట్ ను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గురువారం పరిశీలించారు.

ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో అండ్ అవుట్ ఫ్లో పై నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయా ప్రాజెక్ట్ లోకి భారీ వరదలు వస్తుండటం వల్ల ముందే గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్ట్ ల పరివాహక ప్రాంత పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో వరదల సందర్భంగా ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు.

# సహాయక చర్యల్లో పోలీస్ యంత్రాంగం నిమగ్నం

-వర్షంలో సైతం పోలీసుల సేవలు

-వరదల్లో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు



రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, ప్రజా రక్షణే ప్రథమ లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలను వరదల బారి నుండి తప్పించడానికి రక్షణ, సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నీటిలో చిక్కుకున్న సుమారు 80 కుటుంబాలను, సిరిసిల్ల పట్టణంలో సుమారు 60 మందిని, వివిధ మండలాల్లో సుమారు 140 మందిని,గర్భిణి మహిళలను, వృద్దులను వివిధ శాఖల సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ యంత్రాంగం ఈ రోజు ఉదయం నుండి ప్రజా రక్షణ ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉండి,క్షేత్రస్థాయిలో ప్రమాదకరంగా ఉన్న చెరువులు, వాగులు, రహదారుల వద్ద సిబ్బందితో పాటు బారికేడింగ్ ఏర్పాటు చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయితీ శాఖలతో సమన్వయం చేసుకుంటూ రక్షణ చర్యలు కొనసాగిస్తున్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం 24/7 అందుబాటులో ఉంటుంది అని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన డయల్100 కి లేదా మీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణ సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ అప్రాంతంగా ఉండాలన్నారు.

# పి పి పి విధానంలో అత్యాధునిక కమ్యూనికేషన్లు, వాతావరణ పరికరాల తయారీకి ప్రైవేటు రంగం ప్రభుత్వంతో చేతులు కలపాలని కోరిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ, జులై 27:అత్యాధునిక కమ్యూనికేషన్లు, వాతావరణ పరికరాలను పీపీపీ పద్ధతిలో తయారు చేసేందుకు ప్రైవేటు రంగం ప్రభుత్వంతో చేతులు కలపాలని కేంద్ర ఎర్త్ సైన్సెస్ మంత్రి కిరణ్ రిజిజు కోరారు.

వాతావరణ అంచనా రంగంలోని వాణిజ్య సంస్థలు ఐఎండీతో కలిసి విజయం సాధించాలని రిజిజు పిలుపునిచ్చారు. చెల్లింపు ప్రాతిపదికన ఐఎండీ ఉత్పత్తులను ప్రైవేటు వ్యక్తులు వినియోగించుకోవచ్చని తెలిపారు.

ఢిల్లీలోని మౌసం భవన్ లోని సెంట్రల్ ఫోర్ కాస్టింగ్ సిస్టమ్, శాటిలైట్ డేటా సెంటర్ సహా ఐఎండీకి చెందిన వివిధ సౌకర్యాలను సందర్శించిన అనంతరం శ్రీ రిజిజు మీడియాతో మాట్లాడుతూ, 2014-23లో దేశంలో 22 కొత్త డాప్లర్ వెదర్ రాడార్లను ప్రారంభించామని, దీంతో మొత్తం సంఖ్య 37కు చేరుకుందని తెలిపారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆత్మనిర్భరత విజన్ కు అనుగుణంగా ఈ డాప్లర్ రాడార్లను భారత్ లో తయారు చేస్తున్నామని శ్రీ రిజిజు తెలిపారు.

రాబోయే రెండు మూడేళ్లలో దేశంలోని ప్రతి మూలను కవర్ చేయడానికి మొత్తం 68 రాడార్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. డాప్లర్ రాడార్లు ఈ ప్రాంతంలో సంభవించే తీవ్రమైన వాతావరణ సంఘటనలపై సమాచారాన్ని అందిస్తాయని, విపత్తు నిర్వహణ అధికారులకు మద్దతు ఇస్తాయని మంత్రి తెలిపారు.

సెప్టెంబర్ లో మరికొన్ని కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించనుందని, తద్వారా వాతావరణ అంచనాలు గణనీయంగా మెరుగు పడతాయని శ్రీ రిజిజు తెలిపారు. గత ఐదేళ్లలో భారీ వర్షాలు, పొగమంచు, వేడి / చలి తరంగాలు , ఉరుములు వంటి ఇతర తీవ్రమైన వాతావరణ సంఘటనల అంచనా ఖచ్చితత్వంలో 40 నుండి 50 శాతం మెరుగుదల ఉందని ఆయన అన్నారు. ఈ అప్లికేషన్ల కోసం హై రిజల్యూషన్ గ్లోబల్/రీజినల్ మోడల్స్, శాటిలైట్ డేటా సమీకరణను అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు.

దేశంలోని అన్ని సంస్థలకు, ప్రతి రంగానికి, వ్యక్తులందరికీ సేవలను అందించడంలో ఐ ఎం డి పాత్రను ప్రశంసించిన శ్రీ రిజిజు, ఐ ఎం డి లో సౌకర్యాలను అప్ గ్రేడ్ చేయడానికి అధిక ఆర్థిక కేటాయింపుల తో పాటు మన పరిశోధకులకు ఆర్థిక మద్దతుతో సహా అవసరమైన పూర్తి అన్ని మద్దతును ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.

భారతదేశ మోడలింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే ఉత్తమమైనదని, తుఫాను అంచనాలో అగ్రగామి దేశంతో పాటు అన్ని హిందూ మహాసముద్ర రిమ్ దేశాలకు సునామీ హెచ్చరికలను ఇవ్వడంలో మనది ప్రముఖ దేశమని శ్రీ రిజిజు అన్నారు. అబ్జర్వేషన్ నెట్వర్క్, డేటా కమ్యూనికేషన్ సిస్టమ్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్, మోడలింగ్ అండ్ ఫోర్కాస్టింగ్ సిస్టమ్, వార్నింగ్ వ్యాప్తి వ్యవస్థ పెంపుతో భారతదేశంలో ముందస్తు హెచ్చరిక వ్యవస్థ, వాతావరణ అంచనా సేవల్లో గణనీయమైన మెరుగుదలలు ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ వర్షాకాలంలో 5 శాతం అదనపు వర్షపాతం నమోదైందని, కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ రిజిజు తెలియజేశారు.

హిమాచల్ ప్రదేశ్ లో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలను ఉదాహరణగా చూపుతూ, ప్రకృతి వైపరీత్యాలను నివారించలేమని, కానీ సకాలంలో , ఖచ్చితమైన అంచనా ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు.

భారతదేశంలోని రైతులు , మత్స్యకార సమాజం కోసం ముందస్తు అంచనా ప్రాముఖ్యతను వివరిస్తూ శ్రీ రిజిజు, జిల్లా, నగర స్థాయిలలో అన్ని తీవ్రమైన వాతావరణ సంఘటనలకు బహిర్గత, బలహీనత పారామీటర్లను చేర్చడం ద్వారా ప్రభావ ఆధారిత అంచనా (ఐబిఎఫ్) జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఒ ఏజెన్సీల సహకారంతో ప్రతిస్పందన చర్యలను కూడా సూచిస్తున్నట్లు చెప్పారు.

దేశంలోని ది360 జిల్లాలను కవర్ చేసే ది3100 బ్లాక్ లకు బ్లాక్ లెవల్ అగ్రోమెట్ సలహాలు , అన్ని బ్లాక్ లు , జిల్లాలకు వాతావరణ సూచనలు జారీ చేస్తున్నారు. అగ్రోమెట్ సలహాలతో పాటు, జిల్లా స్థాయి తీవ్రమైన వాతావరణ హెచ్చరికల ఆధారంగా వ్యవసాయానికి ఐబిఎఫ్, సంబంధిత వ్యవసాయ సలహాలు జారీ చేస్తున్నారు.

ప్రస్తుతం ఫ్లాష్ ఫ్లడ్ గైడెన్స్ సిస్టమ్ భారతదేశం , దక్షిణాసియా దేశాలైన నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్ , శ్రీలంకలోని 30,000 వాటర్ షెడ్ లకు ప్రతిరోజూ ఫ్లాష్ ఫ్లడ్ గైడెన్స్ ను అందిస్తుందని మంత్రి తెలియజేశారు.

ఇటీవల పుణెలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటరాలజీ (ఐఐటీఎం)ను సందర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, మన అంచనా వ్యవస్థను ప్రపంచంలోని అత్యుత్తమమైన వాటితో పోల్చవచ్చని శ్రీ రిజిజు అన్నారు. మంత్రి అన్ని ప్రయోగశాలలను చుట్టి, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ (ఎంఒఇఎస్) ఆధ్వర్యంలో స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలో జరుగుతున్న అన్ని పరిశోధన ప్రాజెక్టుల గురించి సమగ్ర సమాచారాన్ని సేకరించారు. పుణె ఇన్ స్టిట్యూట్ లో జరుగుతున్న ప్రత్యూష్ సూపర్ కంప్యూటర్ పనితీరు, క్లౌడ్ స్టిమ్యులేషన్, మెరుపు దృగ్విషయం, ఇతర అధ్యయనాలను ఆయన వీక్షించారు.

# సంపూర్ణ అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం ఎన్.ఇ.పి 2020 లక్ష్యం: ప్రొఫెసర్ బి.ఎస్. సహాయ్

న్యూఢిల్లీ, జులై 27:జమ్ము ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) డైరక్టర్ , ప్రొఫెసర్ బి.ఎస్. సహాయ్ మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం 2020 దేశంలో నానాటికీ పెరుగుతున్న ఎన్నో అభివృద్ధి అవసరాలకు పరిష్కారం చూపుతున్నదని,

అలాగే, ఇది సంపూర్ణ అభ్యసన వాతావరణాన్ని కల్పిస్తున్నదని అన్నారు. జమ్ము లోని ఐఐఎం పాత క్యాంపస్లో , జరిగిన సమావేశంలో ఎన్.ఇ.పి 2020 అమలులో వ్యూహాత్మక కార్యాచరణ గురించి మీడియా తో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

ఈ సమావేశానికి జమ్ము ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ సింగ్ గౌర్ , కెవి జమ్ము అసిస్టెంట్ కమిషనర్ శ్రీ అనిల్ కుమార్, జమ్ము కాశ్మీర్ పిఐబి జాయింట్ డైరెక్టర్, సిబిసి జమ్ముకాశ్మీర్, లద్దాక్

శ్రీ జిహెచ్. అబ్బాస్, దూరదర్శన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వివేక్ పాఠక్, పిఐబి జమ్ము మీడియా , కమ్యూనికేషన్స్ ఆఫీసర్ షేక్ ముదాసిర్ అమిన్ లు హాజరయ్యారు.ఎన్.ఇ.పి 2020 కింద, విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులు ఎంచుకునేందుకు వీలు ఉందని,దీని ద్వారా సంపూర్ణ, సమగ్ర వ్యక్తులుగా , 21 శతాబ్దపు అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దడానికి వీలు కలుగుతుందని ప్రొఫెసర్ సహాయ్ అన్నారు. ఎన్.ఇ.పి 2020 21 వ శతాబ్దపు ఆకాంక్షిత లక్ష్యాలకు అనుగుణంగా కొత్త వ్యవస్థను ఏర్పరుస్తుందని, ఇది ప్రతి వ్యక్తి సృజనాత్మక వికాసానికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు.

ప్రతిష్ఠాత్మక మూడు సంస్థలు ఒకే చోట కలిగిన ప్రాంతం జమ్ము అని అంటూ ప్రొఫెసర్ సహాయ్, దీని వల్ల ఆయా విద్యాసంస్థల మధ్య అనుసంధానతతో, ఎన్.ఇ.పి 2020 కి అనుగుణంగా ఐఐటి జమ్ములో డ్యూయల్ డిగ్రీ (బిటెక్, ఎంబిఎ),

ఐఐటి జమ్ము, ఎయిమ్స్ జమ్ము ఎం.బి.ఎ హెల్త్కేర్, హెల్త్ అడ్మినిస్ట్రేషన్, గుర్గాం లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ద్వారా కార్పొరేట్ అఫైర్స్, మేనేజ్మెంట్ లో ఎం.బి.ఎ ప్రారంభించడానికి వీలుకలిగిందన్నారు.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) జమ్ము డైరెక్టర్ శ్రీ మనోజ్ సింగ్ గౌర్ మీడియా తో మాట్లాడుతూ, ఎన్.ఇ.పి 2020 ఒక అద్భుత, సమగ్ర డాక్యుమెంట్ అని అన్నారు. ఇది సమగ్ర విద్యకు దోహదపడుతుందని, చవకగా, అందరికీ సమానం గా విద్య అందుబాటులో ఉండేట్టు చూస్తుందని అన్నారు.

ఎన్.ఇ.పి 2020 రూపకల్పనతో విద్యార్థులకు అనువైన రీతిలో వారు కోరిన సబ్జెక్టులు ఎంపిక చేసే అవకాశం లభించినట్టు తెలిపారు. బిటెక్ ల 6 సెమిస్టర్లు పూర్తి చేసిన ఎవరైనా బిటెక్ విద్యార్థి తగిన విద్యార్హతతో

జమ్ము ఐఐటిలో చేరి చివరి రెండు సెమిస్టర్లు పూర్తి చేయవచ్చని తెలిపారు. దీనిని ఎన్సిఆర్ఎఫ్ (నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్) అకడమిక్ బ్యాంక్ క్రెడిట్ (ఎబిసి) విధానం ద్వారా చేపడుతున్నట్టు చెప్పారు.ఎబిసి అనేది డిజిటల్ లేదా వర్చువల్ లేదా ఆన్లైన్ ద్వారా అకడమిక్ క్రెడిట్లను భద్రపరిచే వ్యవస్థ. ఇది ఉన్నత విద్యా సంస్థలలో అభ్యసన కేంద్రిత విద్య, నిరంతరాయంగా అభ్యాసకులు

ఎక్కడి నుంచి అయినా విద్యను పొందేందుకు వీలు కల్పిస్తుందని చెప్పారు. జమ్ము ఐఐటిలో గల అత్యావశ్యక నైపుణ్యాల కేంద్రం, జమ్ము ఐఐటి కి వెలుపలి ప్రాంతాలనుంచి వచ్చే వారికి ఫైనాన్స్, టెక్నాలజీ,

సాఫ్ట్ స్కిల్స్, భాష, జీవన నైపుణ్యాలు లాంటివి నేర్పిస్తారు. ఈ అత్యావశ్యక నైపుణ్యాల కేంద్రం ద్వారా ఇప్పటివరకు వెయ్యి మందికిపైగా వివిధ ప్రాంతాల విద్యార్థులు ప్రయోజనం పొందారు. ఎన్.ఇ.పి 2020 దార్శనికతకు అనుగుణంగా శరద్ సరాఫ్ సెంటర్ ఫర్ ఆయుర్వేద, ఇండిక్ స్టడీస్ను ఏర్పాటు చేసినట్టు ప్రొఫెసర్ గౌర్ తెలిపారు. బోధన, శిక్షణ,పరిశోధన, సమన్వయం, అవగాహన కార్యక్రమాల ద్వారా

భారతీయ విజ్ఞాన వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇది భారతీయ జ్ఞాన సంపదను కాపాడడానికి వీలుకల్పిస్తుందని కూడా ఆయన తెలిపారు.

# సింగూర్ ప్రాజెక్టును, కంది చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, జులై 27 (నేటినిజం ప్రతినిధి): నీటిపారుదల శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ కంది లోని కిసాన్ సాగర్ చెరువును పరిశీలించారు. నీరు ఫ్లో అయినట్లయితే అలుగు కింద గల కాలువల ద్వారా మూడు వైపులా నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటిమట్టాలు పెరుగుతున్నందున అన్నివేళలా అప్రమత్తంగా ఉండి తనిఖీ చేయాలన్నారు. అనంతరం సింగూర్ ప్రాజెక్ట్ ను సందర్శించి పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని టీఎంసీల నీరు చేరిందని, ఇంకా ఎన్ని టీఎంసీలతో పూర్తిస్థాయిలో నిండుకుంటుందన్న వివరాలు నీటిపారుదలశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి స్థాయి మేరకు గేట్లు ఎత్తివేసే ముందు సింగూర్ చుట్టుపక్కల గల గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలకు తెలియజేయాలని సూచిం చారు. నీటి మట్టాలు పెరుగుతున్నం దున పర్యాటకులను డ్యామ్ పైకి, క్రింద ఎక్కడ అనుమతించరాదని తెలిపారు. డ్యామ్ వద్ద నీటిపారుదల శాఖ అధికారులు మూడు షిఫ్ట్ లలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ మురళీధరకు సూచించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ సి ఈ అజయ్ కుమార్, ఎస్ ఈ మురళీధర్, తదితరులు ఉన్నారు.

# త్వరలో తెలంగాణలో ఉద్దవ్ ఠాక్రే పర్యటన

ముంబై జూలై 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); జాతీయ శివసేన అధ్యక్షులు ఉద్దవ్ ఠాక్రే జన్మదిన పురస్కరించుకొని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ ముంబై బాంద్రా మాతృశ్రీ లోకలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా త్వరలో తెలంగాణలో పర్యటించ నున్నట్లు ఉద్దవ్ ఠాక్రే హామీ ఇచ్చినట్లు సుదర్శన్ తెలిపారు. త్వరలో తెలంగాణ లో జరుగనున్న అసెంబ్లీ ఎలక్షన్స్ లో శివసేన ఉద్దవ్ సేన అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని సుదర్శన్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సునీల్ మనోజ్ ప్రతాప్ గోవింద్ సురేష్ రామ్మోహన్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నైజర్‌లో సైన్యం తిరుగుబాటు

-దేశాధ్యక్షుడు మొహమ్మద్ బజౌమ్ తమ ఆధీనంలో ఉన్నట్లు సైనికులు వెల్లడి

నియామే జూలై 27 : : పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజర్ లో సైన్యం తిరుగుబాటు ను ప్రకటించింది. దేశాధ్యక్షుడికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేపడుతున్నట్లు జాతీయ ఛానల్‌లో సైన్యం వెల్లడించింది. దేశ రాజ్యాంగాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అన్ని జాతీయ సంస్థలను, సరిహద్దుల్ని మూసివేస్తున్నట్లు సైనికులు తెలిపారు. దేశాధ్యక్షుడు మొహమ్మద్ బజౌమ్ తమ ఆధీనంలో ఉన్నట్లు సైనికులు వెల్లడించారు.ప్రెసిడెన్షియల్ గార్డ్స్‌కు చెందిన దళాలు అధ్యక్ష భవనాన్ని సీజ్ చేశారు. రాజధాని నియామేలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అధ్యక్షుడు బజౌమ్‌తో జరిగిన చర్చలు విఫలం అయ్యాయని, అందుకే ఆయన్ను రిలీజ్ చేయడం లేదని సైనికులు తెలిపారు. అధ్యక్షుడు బజౌమ్ అరెస్టును అమెరికా, ఐక్యరాజ్యసమితి ఖండించాయి.పశ్చిమ ఆఫ్రికాలో ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో బజౌమ్ కీలక పాత్ర పోషించారు. పశ్చిమ దేశాలకు ఆయన మంచి సపోర్టు ఇచ్చారు. ఇటీవల నైజర్ పొరుగు దేశాలైన మాలి, బుర్కినా ఫాసోలో కూడా సైనిక తిరుగుబాట్లు చోటుచేసుకున్నాయి.

